# డిప్లొమో-ఇన్-ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ - 2వ సంవత్సరం

## ఎలిమెంటరీ స్థాయిలో మాతృభాష

## పేపరు - 6(B)- తెలుగు

**మార్కులు : 70**

**సమయం:3 గంటలు**

## SECTION - A

సూచనలు: 1. క్రింది ప్రశ్నలన్నింటికి జవాబులు రాయండి
2. ప్రతి జవాబుకు 8 మార్కులు
3. ఒక్కొక్క జవాబు 3 పేజీలు లేదా 50-60 వాక్యాలు మించకూడదు.

I. క్రింది వ్యాసరూప ప్రశ్నలకు 60 పంక్తులకు మించకుండా రాయండి $3 \times 8 = 24$

1) భాషా సామర్థ్యాలను పేర్కొనండి ? వాటిలో స్వీయరచనా సామర్థ్యాన్ని ఎలా అభివృద్ధి పరచగలవు ?

(లేదా)

కవిత్రయం ఎవరు ? భారతాంధ్రీకరణంలో వారి పాత్రను వివరించండి.

2) 7వ తరగతిలో నీవు బోధించిన ఒక పద్యమునకు పీరియడు పథకమును తయారుచేయండి ?

(లేదా)

మానవభాషకు మరియు జంతువుల భాషకు గల తారతమ్యలను సోదాహరణంగా వివరించుము?

3) " ఉపాధ్యాయులు నిరంతర అభ్యాసకులే " - సమర్ధించండి ?

(లేదా)

6వ తరగతి పాఠ్యపుస్తక నిర్మాణంలో కీలకసూత్రాలు, ఇతివృత్తాలు, పాఠ్యాంశాల ఎంపిక, అభ్యాసాలు ఎంతవరకు పొందుపరిచారో మీ అభిప్రాయాన్ని తెల్పండి ?

## SECTION - B (సంక్షిప్త ప్రశ్నలు)

సూచనలు: 1. క్రింది ప్రశ్నలన్నింటికీ జవాబులు రాయండి.
2. ప్రతి జవాబుకు 4 మార్కులు.
3.ప్రతి ప్రశ్నకు జవాబును 1 పేజికి మించకుండా లేదా 15-20 పంక్తులలో రాయండి.

II. క్రింది ప్రశ్నలకు 15 లేదా 20 పంక్తులలో సమాదానాలు రాయండి. $6 \times 4 = 24$

4) భారతరాజ్యాంగంలో భాషా విషయక నిర్దేశ్యాలను వివరించండి ?

5) పఠనం ఆవశ్యకతను తెలిపి భేదాలను వివరించండి ?

6) భాషా సామర్థ్యాలను అభివృద్ధిలో కత్యాధార పద్ధతి అత్యంత ఆవశ్యకం ఎందువలన ?

7) విధ్యార్థి అభ్యసనా ఫలితాలను ఎలా తెలుసుకోగలవు సోదాహరణంగా వివరించండి ?

8) వ్యక్తి మాటలు ప్రబావం ఎదుటివారిపై ఎలా ఉంటుందో వివరించండి ?

9) " తెలుగు జాతిని మేల్కొల్పిన నవయుగవైతాళికుడు గురజాడ " వివరించండి ?

## SECTION - C(సంక్షిప్త ప్రశ్నలు)

సూచనలు: 1. క్రింది ప్రశ్నలన్నింటికీ జవాబులు రాయండి.

2. ప్రతి జవాబుకు 2 మార్కులు.

3.ఒక్కొక్క జవాబును 8-10 పంక్తులుకు మించకుండా రాయండి.

III. క్రింది ప్రశ్నలకు 10 పంక్తులు మించకుండా సమాదానాలు రాయండి. 6 × 2= 12

10) ప్రామాణిక భాష అంటే ఏమిటి ? సోదాహరణంగా తెల్పండి ?

11) పిల్లల్లో పదజాలాభివృద్ధికి మార్గాలు సూచించండి ?

12) దృశ్య శ్రవణ సామాగ్రి అనగానేమి ? ప్రయోజనాలు మూడింటిని వ్రాయండి.

13) నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లలు ' భాగస్వామ్యం ప్రతిస్పందన ' ఏ విధంగా మాపనం చేయగలవు ?

14) ' పలక ' పదంలో C,V లను గుర్తించండి ?

15) ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధిలో విషయాధారిత (Subject Form) సంఘం స్థానమెట్టిది ?

## పార్ట్ - బి (10 మార్కులు)

సూచనలు: 1. క్రింది ప్రశ్నలన్నింటికీ సంబందించి సూచనలు ఆధారంగా జవాబులు రాయండి.

2. సరియైన జవాబుకు సంబంధించిన అక్షరాన్ని ఎదురుగా ఉన్న ( ) లో గుర్తించండి.

(అ) క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన సమాధానము వ్రాయము. $10\times\frac{1}{2}$ = 5 మార్కులు

16) కిండర్‌గార్టెన్ పద్ధతిని ప్రవేశపెట్టింది ( )

(అ) ఫ్రొబెన్ (ఆ) పియాజె (ఇ) మాంటిస్సొరి (ఈ) హెలెన్‌పార్క్

17) L.E.P ని విస్తరించండి ( )

(అ) Learning Enrichment Programme

(ఆ) Learning Enrichment Plan

(ఇ) Learning Enhancement Programme

(ఈ) Learning Environment Programme

18) ప్రస్తుతం విశేష ప్రజాదరణ పొందుతున్న బాలలు మాసప్రతిక ( )

అ) బాలభాగవతం (ఆ) బాలభారతం

(ఇ) బొమ్మలభారతం (ఈ) బొమ్మలరామాయణం

19) ఒక విద్యాసంవత్సరంలో ఒక తరగతికి బోధించడానికి తయారు చేసే ప్రణాళిక ( )

అ) పాఠ్యప్రణాళిక ఆ) పీరియడ్ ప్రణాళిక

ఇ) సంస్థాగత ప్రణాళిక ఈ) వార్షిక ప్రణాళిక

20) సహపాఠ్యాంశాలైన కళలు, సాంస్కృతిక విద్య, ఆరోగ్యవ్యాయమ విద్య, విలువల విద్య వంటివి ఏ మూల్యాంకనమునకు చెందినవి ( )

అ) నిర్మాణాత్మక మూల్యాంకనం ఆ) సంగ్రహణాత్మక మూల్యాంకనం

ఇ) లోప నిర్ధారణ మూల్యాంకనం ఈ) ప్రాగుక్తిక మూల్యాంకనము

21) భాష ఎవరిచేత నిర్మితము ( )

అ) దైవం ఆ) మానవ ఇ) ప్రకృతి ఈ) స్వత:సిద్ధము

22) "ఇటురా" ఏ వాక్యానికి చెందినది ( )

అ) ప్రశ్నార్ధక ఆ) ఆశ్చర్యార్ధక ఇ) అనుమత్యర్ధక ఈ) విధ్యర్ధక

23) స్వాగతం విడదీయగా ( )

అ) సు + ఆగతం ఆ) స్వ + ఆగతం

ఇ) స్వా + గతం ఈ) స్వ + అగతం

24) మాయిల్లు ఏ సంధి ( )

అ) ఇకార సంధి ఆ) యడాగమసంధి

ఇ) యణాదేశసంధి ఈ) ఉకార సంధి

25) ఆంగ్ల ప్రభావంతో తెలుగులో ప్రాచుర్యం పొందిన ప్రక్రియ ( )

అ) నవల ఆ) విమర్శ ఇ) కథ ఈ) శతకం

(ఆ) క్రింది ఖాళీలను పూరించండి

26) గ్రాంథిక భాషారూపానికి ఒక ఉదాహరణ ..........................

27) నాసాల సృష్టికర్త ..........................

28) పిల్లల్లో వాగ్దోషాల క్రమంగా .......................... లో దోషాలుగా మారుతాయి.

29) పాఠ్యపుస్తకంలో పాఠం చివర ఇచ్చే అభ్యాసాలు .......................... అనే శీర్షికతో ఉంటాయి.

30) మొదటి ఉదాహరణ రచన ..........................

(ఇ) క్రింది వాటిని జతపరచండి

| ఎ | | బి |
|---|---|---|
| 1. నాల్గు ధ్వనులు | ( ) | ఎ) వృత్యంతర శిక్షణ |
| 2. నిగమోపపత్తి ధ్వనులు | ( ) | బి) బ్లూమ్ |
| 3. విద్యా లక్ష్యాలు | ( ) | సి) వ్యాకరణ బోధన |
| 4. విశ్వంభర | ( ) | డి) ఏ భాషలో ఉండవు |
| 5. ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధి | ( ) | ఇ) సి. నారాయణ రెడ్డి |